క్లుప్తంగా

రేషన్, పింఛన్ ఇప్పించండి



బిచ్కుంద: రేషన్ ఇవ్వరు, వికలాంగుల పింఛనూ ఇవ్వకపోతే బతికేదెలా అంటూ బిచ్కుంద గ్రామానికి చెందిన వ్యాంగురాలు మంజుల అదనపు కలెక్టర్ వెంకటేష్ ధోత్రె వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గొపన్‌పల్లికి వచ్చిన ఆయన్ను కలిసి సమస్యను వివరించారు. బియ్యం, పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు.

పోలింగ్ బూత్‌ల తనిఖీ

పెద్దకొడప్‌గల్: పలు గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్‌ల్లో వసతులపై ఎస్సై కోనారెడ్డి ఆరా తీశారు. వివిధ గ్రామాల్లో ఉన్న అన్ని పోలింగ్ బూత్‌లను క్షుణ్ణంగా పరిశీలించి విద్యుత్ సౌకర్యం, బాత్‌రూంలు ఉన్నాయా లేదా అనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఎల్లారెడ్డి రూరల్: బీఆర్‌ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరినట్లు పీసీసీ కార్యదర్శి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు రాజు, దత్తు తదితరులకు ఆయన కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అంగన్‌వాడి భవనం ప్రారంభం

నస్రుల్లాబాద్: మండలంలోని రాజేశ్వర్ తండాలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడి భవనాన్ని ఎంపీపీ పాల్త్య విఠల్ శుక్రవారం ప్రారంభించి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ మాజీద్ ఖాన్, సర్పంచ్ అంజయ్య, జెడ్పీటీసీ జన్నుబాయి ప్రతాప్ సింగ్, సూపర్ వైజర్ వాణి పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు తప్పనిసరి



ఎల్లారెడ్డి: గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం రాత్రి మండలంలోని బిక్కనూర్ గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఒక కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట ఎస్సైలు గణేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరించాలి

భిక్కనూరు: ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని తెయూ సౌత్ క్యాంపస్‌లో కాంట్రాక్టు అధ్యాపకులు శుక్రవారం మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నారాయణ గుప్తా, ప్రతినిధులు సరిత, సునీతీ, యాలాద్రి, రమాదేవి,శ్రీకాంత్, నరసయ్య, వైశాలి, శ్రీమాత, నిరంజన్‌శర్మ పాల్గొన్నారు.

నియామకం



కామారెడ్డి టౌన్: బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నాగోజి నారాయణరావు, సజ్జన నరేష్‌కుమార్, ఎండీ ఈదుల్‌లను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారికి నియామక పత్రాలు అందజేశారు.

'అధికారం ఇవ్వండి'

బాన్సువాడ: గ్యాస్ సిలిండర్ రూ. 500, ఆడపిల్లలకు స్కూటీ, ఇల్లులేని వారికి రూ. 5 లక్షల సహాయం అందాలంటే కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ కోరారు. బాన్సువాడలో శుక్రవారం ఆయన గడపగడపకు కాంగ్రెస్‌లో పాల్గొన్నారు. నాయకులు అలిబిన్ అబ్దుల్లా, ఖలేక్, గుడాల నగేష్, రెంజర్ల సాయిలు, గొల్ల వెంకన్న, నార్ల రఘు, కొట్టం గంగాధర్, వెంకట్‌రెడ్డి, సలీం పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య

కామారెడ్డి క్రైం: అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో రైలు కిందపడి ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లా కేంద్రానికి సమీపంలోని పాతరాజంపేట రైల్వే గేట్ వద్ద శుక్రవారం రాత్రి జరిగింది. వివరాలి ఉన్నాయి. భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామానికి చెందిన పరువోల్ల వెంకటేష్ (32) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసేవాడు. అతనికి భార్య శిరీష, కుమారుడు శ్రీహాన్ష్ ఉన్నారు. కొద్ది రోజుల క్రితం అతడు ఓ రోడ్డు ప్రమాదానికి గురై ఫిజియోథెరపీ చేయించుకున్నా ఆరోగ్యం మెరుగవ్వలేదు. దీనికి తోడు ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో రైలు పట్టాలపై తల పెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనా స్థలాన్ని రైల్వే పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ కోసం ముప్పు తిప్పలు

- మూడు కి.మీ వెళ్లి తెచ్చుకోవాల్సిందే
- బియ్యం ఉచితమైనా ఆటో చార్జీలు తడిసి మోపెడు
- రేషన్ దుకాణం ఏర్పాటు కోసం పట్టించుకోని అధికారులు



సీతారాంపల్లి గ్రామం

దోమకొండ: రేషన్ బియ్యం తెచ్చుకోవాలంటే మండలంలోని సీతారాంపల్లికి చెందిన ప్రజలు మూడు కిమీ దూరంలో ఉన్న బీబీపేట మండలం జనగామ గ్రామానికి వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి దోమకొండ మండలంలోని జనగామ గ్రామానికి సీతారాంపల్లి అనుబంధ గ్రామంగా ఉండేది. 2018లో సీతారాంపల్లి గ్రామాన్ని పంచాయితీగా ఏర్పాటు చేశారు. ఇక్కడ జనాభా 530 మంది ఉండగా వీరిలో 156 మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. బీబీపేటను మండలంగా ఏర్పాటు చేసి సీతారాంపల్లి గ్రామాన్ని దోమకొండ మండలంలో కలిపారు. నూతన గ్రామ పంచాయితీగా సీతారాంపల్లిని ఏర్పాటు చేసిన అధికారులు గ్రామానికి రేషన్ దుకాణం మాత్రం కొత్తగా మంజూరు చేయలేదు. దీంతో లబ్ధిదారులు ప్రతి నెలా మూడు కిలోమీటర్ల దూరం ఉన్న జనగామకు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని తెచ్చుకునేందుకు 3 కిమీ దూరం ఆటోలో వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి. దీంతో ఆటో చార్జీలు చెల్లించలేక చాలా మంది రేషన్ బియ్యం తెచ్చుకునేందుకు విముఖత చూపుతున్నారు. రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు తొలగించాలి



మా గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేసి మా ఇబ్బందులు తొలగించాలి. గత నెలలో బియ్యం కోసం సైకిల్‌పై జనగామకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డాను.

– పెద్ద గంగయ్య, సీతారాంపల్లి

బియ్యం కోసం ఆటోలో వెళ్తున్నాం



ప్రతి నెలా జనగామకు ఆటోలో వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ఆటో చార్జీలకు అదనంగా ఖర్చు అవుతోంది. ఇంకా ఇలా ఎన్నాళ్లు ఇబ్బందులు పడాలో అర్థం కావడం లేదు. –ఆకారం రాజయ్య, సీతారాంపల్లి

సమస్యను పరిష్కరించాలి



రేషన్ బియ్యం కోసం జనగామ వెళ్లకుండా స్థానికంగా రేషన్ షాపు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి. బియ్యం తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. –రమేష్, సీతారాంపల్లి

రేషన్ దుకాణం మంజూరు చేయాలి



నాలుగేళ్ల కిందట ఏర్పాటైన సీతారాంపల్లి పంచాయితీ కి రేషన్ దుకాణం మంజూరు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలి. ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్‌కు విన్నవించినా ప్రయోజనం కన్పించడం లేదు. –జాలిగాం నాంపల్లి, సర్పంచ్, సీతారాంపల్లి

శ్యామాప్రసాద్ ముఖర్జీ స్ఫూర్తితో పని చేయాలి



కామారెడ్డి బీజేపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



ఎల్లారెడ్డిలో..

కామారెడ్డి టౌన్: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో పలువురు నాయకులు శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాలతోనే బీజేపీ నడుస్తుందన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆయన స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తేలు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు విపుల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు నరేందర్, నాయకులు లక్ష్మీపతి, వెంకట్, ప్రతాప్, రవి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు బాణాల లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎన్‌రెడ్డి, దేవేందర్, బాలకిషన్, సతీష్, రాజేష్ పాల్గొన్నారు. అనంతరం నాయకులు ఇంటింట వెళ్లి కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

లింగంపేట: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దత్తురాం, నాయకులు రాంచందర్, సాయన్న, వంశీ, సురేష్, నవీన్‌కుమార్, అనిల్, బాలయ్య, రవి, రంజిత్ పాల్గొన్నారు.

మద్నూర్: శ్యామా ప్రసాద్ ముఖర్జీ త్యాగం వృథా పోదని బీజేపీ మండల అధ్యక్షుడు హన్మండ్లు పేర్కొన్నారు. ఆయన చిత్రపటం వద్ద నాయకులు తుకారం, యాదవ్‌రావ్ తదితరులు నివాళులర్పించారు.

మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు



కామారెడ్డిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ, బీజేవైఎం నాయకులు



భిక్కనూరులో ఇంటింటి ప్రచారం..

కామారెడ్డి టౌన్: కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వంలో మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ తొమ్మిదేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డిలో నిర్వహించిన బైక్ ర్యాలీని బీజేపీ అసెంబ్లీ నియోజవర్గం ఇన్‌చార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత దేశం విశ్వ గురువుగా ఎదిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల భరత్, అన్మండ్ల సురేష్, విపుల్, కౌన్సిలర్లు శ్రీకాంత్, నరేందర్, బీజేవైఎం నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బీజేపీ నాయకులు భిక్కనూరులో ఇంటింటా ప్రచారం నిర్వహించినట్లు ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గెరుగంటి నర్సింలు, నాయకులు మాద రంజిత్, రమేష్, సిద్ధరాములు, సిద్దు, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమి పూజ..

భిక్కనూరులో నీలకంఠ సంఘం భవన నిర్మాణానికి వెంకట రమణారెడ్డి భూమి పూజ చేశారు. భవన నిర్మాణానికి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు.

అనుమతుల్లేని పాఠశాల నిర్వహణపై ఆందోళన



ఎంఈవోను నిలదీస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

కామారెడ్డి టౌన్: పాత రాజంపేటలో ఉన్న శాంతి నికేతన్ స్కూల్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఎస్ఎస్‌ఆర్ ఇంపల్స్ పేరుతో అనుమతుల్లేకుండా పాఠశాల నిర్వహణపై విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. విద్యార్థి సంఘం నేతలు అక్కడి నుంచే ఎంఈవో ఎల్లయ్యకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఆయన అక్కడికి వచ్చి విచారణ చేపట్టారు. శాంతినికేతన్ స్కూల్ పేరుతో అనుమతి తీసుకుని హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎస్‌ఆర్ ఇంపల్స్ పేరుతో మరో స్కూల్‌ను నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎంఈవోను నిలదీశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పాఠశాలలకు చెందిన ఫ్లెక్సీలను దహనం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈవో హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్‌కుమార్, ముదాం అరుణ్ , బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విటల్, నాయకులు వడ్ల సురేష్, అల్తాఫ్, సన్నీ పాల్గొన్నారు.

రూ. 10 లక్షలతో బ్రాహ్మణ సంఘ భవనం



భూమి పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలో రూ. 10 లక్షలతో 12వ వార్డులో బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం 10వ వార్డులో సిమెంట్ రోడ్డు పనులకు పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, కౌన్సిలర్లు శ్రీకాంత్, నీలకంఠం, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జోషి శ్రీధర్, కొండంభట్ల రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

నిధులు ఇవ్వకపోతే ఎలా?



మాట్లాడతున్న ఎంపీటీసీ సభ్యుడు రాజు

గాంధారి: ఎంపీటీసీ సభ్యుల నిధుల మంజూరులో ఎంపీపీ రాధాబలరామ్ నాయక్, ఎంపీడీవో సతీష్ పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారని కాంగ్రెస్‌కు చెందిన గాంధారి-1 ఎంపీటీసీ సభ్యుడు తూర్పు రాజు ఆరోపించారు. శుక్రవారం ఎంపీపీ రాధాబలరామ్ నాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నిధుల విషయమై వైస్ ఎంపీపీ బజన్ లాల్ సమాధానం చెబుతుండగా ఇద్దరి మ ,ధ్య వాగ్వాదం జరిగింది. ఇటీవల 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాగా వాటి నుంచి ఒక్కో ఎంపీటీసీ సభ్యుడికి రూ.2.50 లక్షలు మంజూరు చేసినా నిధులు ఎందుకు ఇవ్వరని తూర్పు రాజు ప్రశ్నించారు. ఈ విషయంలో తన ప్రమేయం ఏమీ లేదని ఎంపీడీవో సమాధానం ఇచ్చారు. గండివేట్, సీతాయిపల్లి, ముదెల్లి, సర్వాపూర్, గౌరారం, వెంకటాపూర్ గ్రామాలకు సరఫరా చేసే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ బుగ్గ గండి వద్ద లీకేజీ అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గండివేట్ సర్పంచ్ ఫారూఖ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ శంకర్ నాయక్, తహసీల్దార్ గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ సత్యం రావు, డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సీఆర్‌పీకి సన్మానం



పిట్లం: మండలంలోని రాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ సీఆర్‌పీగా అవార్డు అందుకున్న గోపాల్ సింగ్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఆనంద్ మాట్లాడుతూ కష్టపడే వారికి గుర్తింపు వుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠల్, కిష్టయ్య, సాయిబాబా, సదానంద, స్వరూప, వేద ప్రకాష్, సాయిలు, రాజు, ప్రసన్న, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు



బిచ్కుంద: మండల కేంద్రంలోని 13వ వార్డులో శుక్రవారం పీజీ సిబ్బంది తాగునీటి పైపులకు మరమ్మతులు చేపట్టారు. నీరు కలుషితం అవుతున్న విషయం స్థానికులు అధికారులు, వార్డు సభ్యుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి పైపులో పెరుక్కుపోయిన మట్టి తొలగించి కొత్త పైపు బిగించారు. ఆయా వార్డులలో పర్యటించి నల్లపైపులు, మరుగుదొడ్లు పరిశీలించారు. వార్డులలో సమస్య ఉంటే జీపీ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఇంచార్జి కార్యదర్శి హన్మంత్‌రావు ప్రజలకు కోరారు.

కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న మున్నూరుకాపు కులస్తులు

బాన్సువాడ రూరల్: కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5 వేల కోట్లు కేటాయించాలని బాన్సువాడ మున్సిపల్ కౌన్సిలర్ కాసుల రోహిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. ప్రభుత్వం ప్రకటించిన బీసీలకు స్వయం ఉపాధి కల్పించే ఆర్థిక సాయంలో మున్నూరు కాపులను విస్మరించడం అన్యాయమన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొట్టాల గంగాధర్, బిట్ల సురేందర్, డైరెక్టర్ సాయిలు, గుడాల నగేష్, పుప్పాల శంకర్, పత్తి గంగారాం పాల్గొన్నారు.

వ్యాయామంతో అంగవైకల్యం దూరం



పిట్లంలో ఫిజియోథెరపి చేయిస్తున్న డాక్టర్

పిట్లం: మండల కేంద్రంలోని దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ విషాలక్ష్మి దివ్యాంగులతో వ్యాయాయం చేయించారని టీచర్ కమల్ కిషోర్ తెలిపారు.

లింగంపేట: మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో దివ్యాంగుల విద్యార్థులకు ఫిజియోథెరపి చేయించినట్లు ఎంఈవో రామస్వామి తెలిపారు. డాక్టర్ సాయికిరణ్‌గౌడ్ మాట్లాడుతూ రోజు వ్యాయామం చేయిస్తే వైకల్యం దూరం అవుతుందని పేర్కొన్నారు.

ఆధునిక పద్ధతుల్లో సాగుపై శిక్షణ



ర్యాగట్లపల్లిలో మాట్లాడుతున్న రిలయన్స్ ఫౌండేషన్ డీపీఎం రాజు

భిక్కనూరు: ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయ సాగుకు సంబంధించి రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం ర్యాగట్లపల్లిలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకంపై శ్రద్ధ చూపితే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ డీపీఎం రాజు, ప్రతినిధి భూపతి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

- సరస్వతి ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం





కామారెడ్డి రూరల్: పట్టణ శివారులోని ఇల్చిపూర్ గ్రామంలో ఉన్న సరస్వతి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చే యించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్‌పటేల్, కోలల సిద్దాగౌడ్, రొండ్ల నారాయణరెడ్డి, మహేష్, రాములు పాల్గొన్నారు.

- ఘనంగా కట్ట మైసమ్మ పండుగ



బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం గ్రామంలో కులసంఘాల ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ చావిడి నుంచి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ప్రతి ఏటా వానాకాలం పంట సాగుకు ముందు కట్ట మైసమ్మ పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సరళ, ఎంపీటీసీ శ్రావణి, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, గోపన్‌పల్లి సాయిలు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పోచ మ్మ, నల్లపోచమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మ తదితర గ్రామ దేవతలకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దొడ్లె మల్లేష్, మినాయి రాజయ్య, మర్కంటి స్వామి, మిద్దెల సాయిలు, గండాల రవి, దొడ్లె రమేష్, నాగల్ల రాజయ్య, దొడ్లె సంజీవ్‌కుమార్, నాగల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

సోలార్ బ్యాటరీ చోరీ

లింగంపేట: మెంగారంకు చెందిన మాకం రాములు అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకోవడానికి తన పంట చేనులో ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వితంతువులపై వివక్ష తగదు

తాడ్వాయి: వితంతువులపై వివక్ష చూపకూడదని క్రిష్టాజివాడి బాలవికాస్ ఆధ్వర్యంలో అంతార్జాతీయ వితంతువుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ భూషణం, హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

గాంధారి/కామారెడ్డి రూరల్: కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుబంధు పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని గాంధారి, కామారెడ్డి ఏవోలు నరేష్, శ్రీనివాస్ రావు సూచించారు.

చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి టౌన్/భిక్కనూరు: అధిక ఫీజు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని బీడీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. నరేందర్ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

దరఖాస్తుల స్వీకరణ

సదాశివనగర్: వేములవాడ పట్టణం శాత్రజిపల్లి వద్ద ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మర్కల్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రాధిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 76758 97485, 90596 63002 నంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

జాగ్రత్తలు పాటించాలి

బాన్సువాడ రూరల్: చిన్నారుల పోషణ విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ మైమూ నా మస్రత్ అన్నారు. శుక్రవారం బోర్లం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వయస్సు, ఎత్తుకు తగిన బరువు తదితర వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సంధ్య, ఏఎన్‌యం కవిత, అంగన్ వాడీ టీచర్ మన్నె పద్మవిఠల్, ఆశావర్కర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి

రాజంపేట: మహిళా సంఘ సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని సర్పంచ్ సౌమ్య అన్నారు. శుక్రవారం రాజంపేటకు చెందిన మహిళ సంఘ సభ్యురాలు పిట్ల పద్మ చేపల యనిట్‌ను ప్రారంభించారు. చేపల పెంపకం కోసం స్త్రీనిధి ద్వార రూ. 3 లక్షల రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం రమేష్‌బాబు, ఏపీఎం సాయిలు, సొసైటీ చైర్మ నల్లవెళ్లి అశోక్, మహిళ సమఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సీసీలు శ్రీనివాస్, భాగయ్య, సాయిలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు డబ్బులు ఇప్పించండి

నిజాంసాగర్: స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యుల పొదుపు డబ్బులను ఇప్పించాలని కోరుతూ హసన్‌పల్లి గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయానికి తరలి వచ్చారు. గ్రామ సంఘాల మహిళలు పొదుపు చేసిన రూ. లక్షలు ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు, ఐకేపీ సిబ్బంది స్వాహా చేశారని ఆరోపించారు.